www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
మంగళవారం 14 మార్చి 2023

పాఠశాలలను సందర్శించిన జిల్లా అధికారులు

కుభీర్ : మండలంలోని మలేగాం, పల్సీ, నిగ్వా ఉన్నత పాఠశాల, సోనారి యుపియస్ పాఠశాలలను సోమవారం అకడామిక్ మానిటరింగ్ అధికారి, ఎఫ్ఎల్ఎన్ జిల్లా నోడల్ అధికారి నర్సయ్య, సెక్టోరియల్ అధికారి నుగురి ప్రవీణ్‌కుమార్ సందర్శించారు. పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను, అభ్యాస దీపికలను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులకు వారాంతపు పరీక్షలు నిర్వహించడం, ప్రాక్టీస్ పేపర్లు దిద్ది పిల్లల సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి రూ.15 చొప్పున పంపిణీ చేస్తున్న రాగి జవా, సాయంత్రం అందిస్తున్న స్నాక్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాథోడ్ సురేష్, వినోద్, పోశెట్టి, రవికాంత్, రవీందర్ పాల్గొన్నారు.



మట్టిరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన జెడ్పీటీసీ

రెబ్బెన : ఉపాధి హామీలో భాగంగా జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, ఎంపీటీసీ మధునయ్య రూ.9.27లక్షల నిధులతో సోమవారం మట్టిరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కొలతల ప్రకారం పని చేసి రూ.257 కనీస వేతనం పొందాలని కూలీలకు అవగాహన కల్పించారు. ఈజీయస్ ద్వారా మంజూరైన నిధులతో రెబ్బెన గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లడానికి దారి లేకపోవడంతో మట్టిరోడ్డును నిర్మిస్తున్నామన్నారు. రైతులు వారి పొలాలకు వెళ్లడానికి సౌలభ్యం కావాలంటే ఈజీయస్ ఏపీఓకు, టీఏలను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో బొమ్మినేని శ్రీధర్, వార్డుసభ్యులు సీతారాం, ఏపీఓ బుచ్చన్న, ఫీల్డ్ అసిస్టెంట్ జర్పుల తుకారాం, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలపై దృష్టి సారించాలి

నవతెలంగాణ- ఆసిఫాబాద్

ప్రజల సమస్యలపై అధికారులు దృష్టి కేంద్రీకరించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ ఆదేశించారు. ప్రజావాణిలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల వద్దనుండి ఫిర్యాదు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ మండలాల నుండి వచ్చే సమస్యలు అక్కడే స్థానికంగా పరిష్కారం చేసే విధంగా చూడాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించినప్పుడే అధికారులకు గుర్తింపు వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ భాజ్పేయి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ నూతన మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నస్పూర్

డీవైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నుకున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మిడివెల్లి రాజ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా యువత ఎదుర్కొంటున్న సమస్యలపై డివైఎఫ్ఐ ముందుండి పోరాటం చేస్తుందని అన్నారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో దేశ వ్యాప్తంగా విద్యా, వైద్యం, ఉపాధి, ఉద్యోగం, హక్కుల కోసం పోరాడుతుందని తెలిపారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుద్యోగ సమస్యలను పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. అందుకే యువత కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలని అర్థం చేసుకొని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.మండల అధ్యక్షులుగా వీర్ల రాజ్‌కుమార్,ఉపాధ్యక్షులుగా ఇతినేని వెంకటేష్,మండల కార్యదర్శి మల్గోజు సందీప్,సహాయ కార్యదర్శి చదువుల సత్యనారాయణ,మండల కమిటీ సభ్యులు తాండ్ర క్రాంతి, సముద్రాల వెంకటేష్, మనోజ్, రమేష్, వెంకటేష్, సతీష్ నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డివైఎఫ్ఐ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లమాంబ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

కవయిత్రి ఆతుకూరి మల్లమాంబ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బీసీ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుమ్మరి కులంలో విశిష్ట మహిళలుగా పేరొందిన కొత్తపల్లి రుక్మాబాయి, కుమారి సంఘం లావణ్య, సలిగంటి అనిత, రామెల్లి మమతను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్ మాట్లాడుతూ కుమ్మరుల ఆడపడుచు ఆతుకూరి మల్లమాంబ తొలి తెలుగు కవయిత్రిగా తెలుగు భాషలోకి రామాయణాన్ని అనువదించి చరిత్ర పుటలలో నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు నర్సాగౌడ్, కోశాధికారి అంజన్‌కుమార్, మేకల అశోక్, దాముకు రవీందర్, కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షులు కన్నా మోహన్ బాబు, నూటెంకి సత్యనారాయణ, కుమ్మరి సంఘం పట్టణ అధ్యక్షులు ఎగిడి గణపతి, కొండపర్తి అశోక్, కన్నం శివకుమార్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

అంతర పంటలతో అధిక లాభాలు

నవతెలంగాణ-కోటపల్లి

చెన్నూర్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో వరి పంట సాగును ఏఓ కవిత పరిశీలించారు. వరి పంట గట్లాలపై కూరగాయలు మొక్కలు పెంచడం వల్ల అదనపు ఆదాయం పొందవచ్చని అన్నారు.రైతులు ప్రతి సంవత్సరం పంట మార్పిడి చేయడం వల్ల భూసారాన్ని పెంచవచ్చని తెలిపారు. రైతులు క్రిమి సంహారక మందులు కాకుండా ఆర్గానిక్ ఎరువులతో పంటలు పండించాలని సూచించారు. ప్రతి రైతు పంటలలో మెళుకువలు తెలుసుకొని పంటలు పండిస్తు అధిక లాభాలను పొందాలని అన్నారు. ఏఓ వెంట ఏఈఓ రాజశేఖర్ ఉన్నారు.

ఆర్టీసీ కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ- కెరమెరి

ఆర్టీసీ కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ ఆర్టీసి రిజనల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ప్రశాంత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సుల్తాన్‌గూడ ఖాన్ ఆన్‌లైన్ సెంటర్‌లో ఆర్టీసీ కార్గో సేవలు ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఆర్టీసీ కార్గో సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్గో సేవలు ప్రతి రోజు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు అందుబాటులో ఉంటాయన్నారు.. ఈ కార్యక్రమంలో కార్గో సెంటర్ నిర్వహకుడు మొహ్మద్ సయీద్ ఖాన్, ఎంపీపీ పెందూర్ మోతీరాం, ఉప సర్పంచ్ నిసార్ అహ్మద్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఉత్తమ్ నాయక్, షేక్ యూనుస్, దండుగుల శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఖుతుబొద్దిన్, ఆసిఫాబాద్ ఆర్టీసీ ఎంప్లాయ్ మల్లేష్, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు సుజాయిత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్ పోటీల్లో విద్యార్థికి మెడల్

నవతెలంగాణ- తాండూర్



బాయ్స్ సబ్ జూనియర్ తెలంగాణ స్టేట్ లెవెల్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో బెల్లంపల్లి సి ఓ ఈ విద్యార్థి డి. ఇశాంత్ రన్నర్ గా నిలిచి సిల్వర్ మెడల్ సాధించాడు. ఈ నెల 10 నుండి 12 వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో స్టేట్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు ప్రతిభ చూపి రన్నర్ గా నిలిచింది.ఈ జట్టులో ఆడి జట్టు విజయానికి తోడ్పడిన డి. ఇషాంత్ ను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గోనె శ్యామ్‌సుందర్ రావు, కనపర్తి రమేష్ లు ప్రత్యేకంగా అభినందించి ట్రోఫీ అందజేసినట్లు సిఓఈ ప్రిన్సిపల్ ఐనాల సైదులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో ఇషాంత్‌ను ప్రిన్సిపల్, పీడీ అల్లూరి వామన్, పిఈటి ఎస్.రాకేష్, సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె.రాజకుమార్, ఉపాధ్యాయులు పొన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓసీ సంఘం ఎన్నిక

నవతెలంగాణ-తలమడుగు

తెలంగాణ రాష్ట్రంలో ఓసి సంఘాల ఐక్యత, హక్కుల సాధనకు సంఘాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా లోక ప్రవీణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎల్టీ రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎల్మ శ్రీకాంత్‌రెడ్డిని నియమించారు. వీరికి ఏప్రిల్ 9న జరిగే ప్రమాణ స్వీకార మహోత్సవంలో నియామక పత్రాలు అందజేస్తామని ఓసి సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జనగం సంతోష్, క్యాతం శివప్రసాద్‌రెడ్డి తెలిపారు.

సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం తప్పదు

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాజేందర్
- కలెక్టరేట్ ఎదుట పంచాయతీ కార్మికుల ధర్నా

నవతెలంగాణ- ఆసిఫాబాద్

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం తప్పదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాజేందర్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులతో కలిసి సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధిలో కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని అటువంటి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. జిల్లాలోని గ్రామపంచాయతీలో వివిధ కేటగిరిలో పనిచేస్తున్న కార్మికులకు 4 నుండి 6 నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. దీనితో కుటుంబాల పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పంచాయతీ కార్మికుల వేతనాలు రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కారోబార్లకు, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించాలని కోరారు. వీరికి కార్మికులకు చెప్పే పని చెప్పడం దారుణం అన్నారు. కారోబార్లకు, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక జాబ్ చార్ట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఓదేలు, పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెరిక శ్రీకాంత్, జిల్లా నాయకులు సిహెచ్.శంకర్, రాజు, సమ్మయ్య, లక్ష్మి, రాణి, పుష్పలత, సోనేరావు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- మంచిర్యాల

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే దివాకర్‌రావు ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు జరిపారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య,వైస్ చైర్మన్ గాజుల ముకేశ్ గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు పల్లపు తిరుపతి, మహిళా పట్టణ అధ్యక్షురాలు గరిగంటి సరోజ,ప్రజా ప్రతినిధులు,పట్టణ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాండూర్ : టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా బెల్లంపల్లి ఏరియాలోని ఏరియా వర్క్ షాప్‌లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మల్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు ఎన్నో హక్కులు కల్పించడంలో టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత ఎంతగానో కృషి చేశారన్నారు. సింగరేణిలో పురుషులతో సమానంగా మహిళలకు ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. రానున్న రోజులలో కార్మిక సంక్షేమ కార్యక్రమాలు చేపడతారని ఆశించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సంఘం ప్రకాష్‌రావు, చర్చల ప్రతినిధి ధరావత్ మంగీలాల్, ఫిట్ కార్యదర్శి కందుల తిరుపతి, ఏరియా నాయకులు ఎం.కుమారస్వామి, బానోతు కృష్ణ, ములకల చంద్రయ్య, దాస్, వైకుంఠం, సదానందం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన : బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి వర్క్‌షాపులో టీబీజీకేయస్ గౌరవధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం ప్రభాకర్, సీహెచ్ సత్యనారాయణ, ఎస్ సురేష్ తదితరులు బెల్లంపల్లి ఏరియాలోని టీబీజీకేయస్ చేస్తున్న పనులకు ఆకర్షితులై యూనియన్‌లో చేరారు. వీరికి వైస్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాస్‌రావు కండువా కప్పి ఆహ్వానించారు.



కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ ప్రకాష్‌రావు, కార్పొరేట్ లెవన్‌మెన్ కమిటీ మెంబర్ మంగీలాల్, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ కుమార్, కందుల తిరుపతి పాల్గొన్నారు.

వాంకిడి : మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎంఎల్సీ కవిత జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండ తుకారాం మాట్లాడుతూ తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కవిత బతుకమ్మ పండుగను దేశ విదేశాలకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పవన్‌సాయి, సరండి సర్పంచ్ కమలాకర్, బీఆర్ఎస్ నాయకులు సదాశివ్, మౌల్కార్ అశోక్, రాకేష్, శైలేష్, పవన్ పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను పట్టణంలోని స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం కళ, పట్టణ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్,టీబీజీకేఎస్ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు మెడిపెల్లి సంపత్, యువ నాయకులు, మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారులు సమయ పాలన పాటించాలి



నవతెలంగాణ-ఉట్నూర్

గ్రీవెన్స్‌సెల్‌కు అధికారులు సమయపాలన పాటించాలని ఐటీడీఏ ఏపీఓ జనరల్ భీంరావ్ ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో గ్రీవెన్స్ సెల్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలు అందజేశారు. సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంద్రవెల్లి మండలం హర్కాపూర్ గ్రామానికి చెందిన హీరాలాల్ తనకు గిరి వికాసం పథకం కింద బోర్ బావి, విద్యుత్ మోటార్ మంజూరు చేయాలని, భీంపూర్ మండలం అంతర్‌గాం గ్రామానికి చెందిన గెడాం లక్ష్మి తనకు విద్యుత్ మోటార్, పైపులు మంజూరు చేయాలని, తిర్యాణి మండలం నల్పలగూడకు చెందిన పంద్రం లక్ష్మణ్, రాంబాయి, లీలా, ఆత్రం గిరిజ బాయి, తారాబాయి విద్యుత్ ప్రమాదంలో 6 ఇండ్లు పూర్తిగా కాలిపోయినందున ఆర్థిక సాయం చేయాలని కోరారు. ఉట్నూర్ మండలం బీర్సాయిపేటకు చెందిన కొమురం రాంబాయి తనకు ఆసరా పింఛన్ మంజూరు చేయాలని కోరారు. రైతుబంధు, రెండు పడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలంటు దరఖాస్తులు అందజేశారు. ఈ గిరిజన దర్బార్‌లో డీడీ దిలీప్, అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొమురం బాలు, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, జెడిఎం నాగభూషణ్, డీపీఓ ప్రవీణ్, హెచ్ఓ సుధీర్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా మోతీరాం బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-నార్నూర్



తహసీల్దార్‌గా ఆర్క మోతీరాం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ తహసీల్దార్ అమృత్‌లాల్, ఆర్ఐ కవిత, శకుంతల, సతీష్, చందు, పలువురు వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

మార్కండేయ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

లాండసాంగి గ్రామంలో రూ.12లక్షలతో నిర్మించనున్న మార్కండేయ ఆలయ నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే జోగు రామన్న భూమిపూజ చేశారు. అదే విధంగా రూ.12.60లక్షలతో చేపట్టనున్న శ్మశాన వాటిక అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలకు పరిష్కార మార్గం చూపి ప్రజల ఇబ్బందులను తీర్చామని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలను సైతం దశల వారీగా పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి విషయంలో ప్రతిపక్ష నాయకుల తీరును దుయ్యబట్టారు. గతంలో జరిగిన అభివృద్ధిని, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని బేరీజు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ గండ్రత్ రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొమ్మకంటి రమేష్, ఆత్మ డివిజన్ చైర్మన్ జిట్ట రమేష్, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఆరిఫ్, బిఆర్ఎస్ నాయకులు మెట్టు ప్రహ్లాద్, మహేందర్, కుమ్ర రాజు, బొమ్మకంటి సత్యనారాయణ, అంకత్ సువర్ణ శ్రీనివాస్, ఉప సర్పంచ్ వినోద్ పాల్గొన్నారు.

గోమాత సేవా ఫౌండేషన్‌కు మున్సిపల్ గోశాల నిర్వహణ బాధ్యత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బంగారిగూడలోని మున్సిపల్ గోశాల నిర్వహణ బాధ్యతను గోమాత సేవా ఫౌండేషన్‌కు అప్పగించారు. నిర్వహణకు స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో పశుసంవర్ధక శాఖ, మున్సిపల్ అధికారులు ఫౌండేషన్ సభ్యులకు ఆర్డర్ కాపీలను అందజేశారు. గోమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోవులకు చేసిన సేవ కార్యక్రమాలను గుర్తించి నిర్వహణ బాధ్యతలు అప్పగించారని ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు.

ఏప్రిల్ 2న ఖరారు కానున్న సింగరేణిలో ఎన్నికల షెడ్యూల్



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు ఏప్రిల్ 2న షెడ్యూల్ ఖరారు చేయనున్నట్లు పలు యూనియన్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ ఆఫీస్‌లో కార్మిక సంఘాలతో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ శ్రీనివాసన్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని తమ తమ అభిప్రాయాలు తెలియ చేశారు. కొన్ని సంఘాలు 2 ఓట్ల విధానం ఉండాలని, కొన్ని సంఘాలు 4 సంవత్సరాల కాల పరిమితి ఉండాలని అభిప్రాయాలు తెలియ చేశారు. యాజమాన్యం మాత్రం ఎన్నికలు మే నెల తరువాత జరపాలని, అప్పటి వరకు ఉత్పత్తి కోసం సమయం కావాలని కుంటిసాకులు చెప్పటం జరిగిందని వివరించారు. దీనిని ఏఐటీయూసీ నాయకత్వం వెంటనే ఎన్నికలు జరుపక పోతే కోర్టు ధిక్కరణ కేసు వేస్తామని తెలిపారని,చివరికి డిప్యూటీ సిఎల్సి ఏప్రిల్ 2వ తేదిన (ఆదివారం) సింగరేణి భవన్, హైదరాబాద్ లో సమావేశం ఏర్పాటుచేసి ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తామని చెప్పారని పేర్కొన్నారు. అదేవిధంగా గుర్తింపు సంఘం కాలపరిమితిని సిఎల్సి నిర్ణయానికి పంపిస్తామని తెలియచేశారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ సీతారామయ్య, శేషయ్య, సిఐటియు మంద నరసింహ రావు, టీబీజీకేఎస్ వెంకట్రావు, మిర్యాల రాజిరెడ్డి, ఐఎన్టీయూసీ జనక్ ప్రసాద్, హెచ్ఎంఎస్ రియాజ్ అహ్మద్, బీఎంఎస్ యాదగిరి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల స్వచ్ఛత శిక్షణతో ఉపయోగం



నవతెలంగాణ- భీమారం

గ్రామాల సంపూర్ణ స్వచ్ఛత పై శిక్షణ తరగతులు ఎంతగానో ఉపకరిస్తాయని మండల ప్రత్యేక అధికారి, జిల్లా శిశు సంక్షేమాధికారి చిన్నయ్య అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ మిషన్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామ పంచాయితీల క్షేత్ర స్థాయి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని చెత్తను ఇంటింటి నుండి సేకరించే విధానం పూర్తి పారదర్శకతను ప్రదర్శించినప్పుడే స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యం నెరవేరుతుందన్నారు. అందుకు అనుగుణంగా గ్రామస్థులను మమేకం చేస్తూ లక్ష సాధనకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గద్దె రాంరెడ్డి, ఎంపీఓ సతీష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఏపీఓ ఈజీఎస్, ఎస్‌బీఎం టీమ్ సభ్యులు, టీఏలు, ఎఫ్ఏలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల



నవతెలంగాణ- నస్పూర్

భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టీయూ) తొమ్మిదవ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను సోమవారం శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎస్సీసిడబ్ల్యూయూ)రాష్ట్ర అధ్యక్షులు డి.బ్రహ్మానందం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1978 సంవత్సరంలో గౌహతి లో విప్లవ కార్మిక సంఘంగా ఆవిర్భవించి దేశవ్యాప్తంగా విస్తరించిందని, అనేక పరిశ్రమలలో కార్మికుల హక్కులు, సౌకర్యాల కొరకు జాతీయ కార్మిక సంఘాలతో పోటీపడి విప్లవ సంస్థ ఐఎఫ్టియూ అభివృద్ధి చెందిందని అన్నారు. సమ సమాజ స్థాపనే ధ్యేయంగా కార్మిక రాజ్య స్థాపన లక్ష్యంగా నాలుగున్నర దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం చేస్తుందని, రాజీలేని పోరాట బాటలో పయనిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో బొగ్గు, బీడీ, బి.ఓ.సి, హమాలీ, మోటార్స్, మున్సిపల్, కేజీబీవీ, గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ తదితర రంగాలలో సంఘాలు నిర్మించి పోరాటాలు కొనసాగిస్తుందని పేర్కొన్నారు. కార్మిక వర్గంపైన ప్రభుత్వాలు అనేక రకాల వేధింపులు, హక్కులను కొల్లగొట్టడం వంటి పరిణామాలు జరుగుతున్నాయని అన్నారు.ఇలాంటి తరుణంలో మార్చి 25, 26, 27 తేదీలలో మంచిర్యాలలోని ఎఫ్‌సిఏ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర మహాసభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్మికులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, సుధాకర్, శంకర్, రాము, రాంబాబు, వెంకన్న, సురేష్, శ్రీను, రాజేష్, కవిత శారద, మల్లేశ్వరి, సత్య, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్లు అందజేత

నవతెలంగాణ-ఉట్నూర్



ఎండలు పెరిగిన నేపథ్యంలో ఆర్టీసీ ఉద్యోగులందరికి ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లను అందజేస్తున్నారు. సోమవారం డిపోలో డ్రైవర్లకు, కండక్టర్లకు, కార్మికులకు డిపో అధికారి జనార్ధన్, కంట్రోలర్ రామకృష్ణ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ ఎండీ సజ్జానర్ ఆదేశాల మేరకు ఉద్యోలందరికి ఉచితంగా ఈ ప్యాకెట్లను అందించామన్నారు. ఉదయం నుండి సూర్యుడు మండిపోతున్నాడని, కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకోని ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. వడదెబ్బ తగలకుండా కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికులను సురక్షిత గమ్యానికి తీసుకెళ్లే బాధ్యత ఆర్టీసీ డ్రైవర్లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ విజిలెన్స్ అధికారి పర్వేజ్, ఉద్యోగులు జీకే మూర్తి ఉన్నారు.

వాహనదారులకు ఇబ్బందులు కలిగించొద్దు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని పాత జాతీయ రహదారిపై రోడ్డుకు ఇరువైపులా చిరువ్యాపారం చేసుకునే వారు వాహనదారులకు ఇబ్బందులు కలిగించవద్దని ట్రాఫిక్ ఎస్సై జి.అప్పారావు సూచించారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక తెలంగాణ చౌక్ సమీపంలో పండ్ల వ్యాపారం చేసుకునే వారు రోడ్డుపైకి వచ్చారు. ఈ క్రమంలో వారి వ్యాపార సముదాయాల వద్దకు వెళ్లి వస్తువులు, బండ్లను రోడ్డుకు కిందికి పెట్టుకోవాలని ఆదేశించారు. వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయన వెంట ఏఎస్సై ఉత్తమ్, అరుణ్, అలీ, కానిస్టేబుళ్ల ప్రభు, జాదవ్ వినోద్ ఉన్నారు.

ఖానాపూర్‌లో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఖానాపూర్



ఖానాపూర్ పట్టణంలో జాగృతి ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే రేఖా నాయక్ ఆధ్వర్యంలో భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో పలువురికి పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

రైతుల లబ్ధికే కొనుగోలు కేంద్రాలు

- ఎమ్మెల్యే రేఖానాయక్

నవతెలంగాణ-ఉట్నూర్

రైతుల లబ్ధికే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని హస్నాపూర్‌లోని మార్కెట్ యార్డులో పీఏసీఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారుల వద్ద మోసపోకుండా ఉండటానికి, పండించిన పంటలకు మద్దత్తు ధర లభించడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో శనిగలు అమ్మితే క్వింటాలుకి రూ.5,335 మద్దతు ధర పొందవచ్చని అన్నారు. రైతుల మేలు కోసమే దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుబంధు, రైతు భీమా, ఉచిత కరెంటు అందించడం జరుగుతందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ శ్రీరాం నాయర్, పీఏసీఎస్ చైర్మెన్ ప్రభాకర్‌రెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు రషీద్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు అజీ మోద్దీన్, పీఏసీఎస్ సీఈఓ అశోక్, పార్టీ మండల అధ్యక్షుడు కందుకూరి రమేష్ ఉన్నారు.

రోగులు అందరూ త్వరగా కోలుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సామజిక సేవా కార్యక్రమాలను చేపట్టి, సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. అందులో భాగంగానే పట్టణంలోని రిమ్స్‌లో ఏర్పాటు చేసిన పండ్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగురామన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిమ్స్‌లోని పలు వార్డుల్లో కలియతిరుగుతూ, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రిమ్స్ వైద్య చికిత్సలు పొందుతున్న చిన్నారుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత పుట్టిన రోజు సందర్భంగా పండ్ల పంపిణీ చేపట్టడం జరిగిందని అన్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్‌లు కల్పించాలన్న డిమాండ్‌తో ఇటీవల ఎమ్మెల్సీ కవిత ఢిల్లీలో ధర్నా చేపట్టారని గుర్తు చేశారు. మహిళా లోకానికి న్యాయం జరగాలన్న సదుద్దేశంతో ఆమె చేస్తున్న పోరాటాలకు విశేష ఆదరణ లభిస్తోందని అన్నారు. భవిష్యత్తులో ఎమ్మెల్సీ కవిత మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, భారత జాగృతి జిల్లా అధ్యక్షులు రంగినేని శ్రీనివాస్, నాయకులు గొలి శంకర్, సాయికృష్ణ, శ్రీపాద కార్తీక్, అశోక్, అరిగెల శ్రీకాంత్, గంట ప్రమోద్ పాల్గొన్నారు.

అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రజావాణిలో వచ్చిన అర్జీలు పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు రిజ్వాన్ బాషా షేక్, ఎన్.నటరాజ్‌లు అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా వారు ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. ఫించన్లు, వైద్యం, భూ సంబంధిత, ఉపాధి, ధరణి, దళితబంధు, దళిత బస్తి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు, తదితర సమస్యలపై వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు దరఖాస్తులను అందజేశారు. అనంతరం అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ శాఖల వారిగా వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ ప్రజావాణిలో శిక్షణ సహాయ కలెక్టర్ పి.శ్రీజ, ఆర్డీఓ రమేష్ రాథోడ్, డీఆర్డీఓ కిషన్, జెడ్పీ సీఈఓ గణపతి, మున్సిపల్ కమీషనర్ శైలజ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఉట్నూర్

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకోని రాష్ట్ర ప్రభుత్వం రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని తాండ్ర గ్రామంలోని రైతు వైదికలో ఉచిత కంటి వెలుగు వైద్య శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ హజరై కంటి వెలుగును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో గత పాలక ప్రభుత్వాలు పాలించినప్పటికి ఏనాడు కూడా ప్రజల ఆరోగ్యంపై కేంద్రీకరించలేదని అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పడ్డ తరువాత తెలంగాణ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. కంటి వెలుగు వైద్యశిభిరంలో పరీక్షలు చేయించుకున్న వారందరికి ఉచితంగా కండ్లద్దాలను సైతం అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రజలు సద్వినియగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండ్ర సర్పంచ్ చిక్రం కోత్మబాయి విశ్వనాథ్, వైద్యులు రాథోడ్ సందీప్, రాథోడ్ శ్రీరామ్, వైద్య సిబ్బంది ఉన్నారు.

మధ్యవర్తుల మాటలు నమ్మి మోసపోవద్దు



నవతెలంగాణ-ఖానాపూర్

దళితబంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో దళారులు, మధ్యవర్తుల మాటలని నమ్మి లబ్ధిదారులు మోసపోవద్దని ఎమ్మెల్యే రేఖా నాయక్ అన్నారు. సోమవారం ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం ప్రవేశ పెట్టిన దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్‌లో, సొంత జాగాలో ఇంటి నిర్మాణం పథకాల కోసం ఎవరైనా నాయకులు డబ్బులు వసూలు చేస్తే ఊరుకునేది లేదని వెంటనే విషయాన్ని తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో కొందరు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం ప్రజల వద్ద పైసలు వసూలు చేస్తే ఏ పార్టీ వారైనా వదిలే ప్రసక్తే లేదన్నారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

తహసీల్దార్‌గా ఇస్తార్ వర్ణ

నవతెలంగాణ-సిరికొండ

సిరికొండ మండల నూతన మండల తహసీల్దార్‌గా సోమవారం ఇస్టార్ వర్ణ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన సర్ఫరాజ్ నవాజ్ బేల మండలానికి బదిలీ అయ్యారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ ఇస్తార్ వర్ణ మాట్లాడారు రెవెన్యూ పరమైన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని అన్నారు.

చలో పార్లమెంట్‌ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న ఢిల్లీలో తలపెట్టే చలో పార్లమెంట్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.శోభన్ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనాల అమలు, అగ్నిపథ్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగుల వ్యవస్థ స్థానంలో రెగ్యులర్ ఉద్యోగుల నియామకం అనే అంశాలపై పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. అందుకోసం ఏప్రిల్ 5న తలపెట్టిన చలో పార్లమెంట్‌ను వేలాది సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల సారథ్యంలో వివిధ రంగాల కార్మికుల సమస్యల పై పోరాటాలకు సిద్ధం కావాలని సూచిస్తూ, కార్యాచరణను ప్రకటించారు. మార్చి 8 నుంచి 17 వరకు మండల స్థాయి సభలు సదస్సులు జరపాలని పేర్కొన్నారు. మార్చి 18 నుంచి 28 వరకు గ్రామసభలు బస్తీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్, పాదయాత్రలను ఏర్పాటు చేసి విజయవంతం చేయాలన్నారు. ఏప్రిల్ 5న చలో ఢిల్లీకి వేలాదిగా ప్రజలు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్వామి, లంక రాఘవులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బండి దత్తాత్రి, నాయకులు అహ్మద్, రామక్క, ప్రేమల, పొచ్చక్క, గంగన్న, ఇంద్రజ్ పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి

- కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ ధర్నా



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సాజిద్ ఖాన్‌తో కలిసి జైనథ్ మండలంలోని పేదలతో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జైనథ్ మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం అయి దాదాపు నాలుగు సంవత్సరాలు గడిచిందని అన్నారు. గతంలో గ్రామసభ నిర్వహించి లబ్ధిదారులకు గుర్తించడం జరిగిందన్నారు. కానీ వారికి పట్టాలు ఇప్పటివరకు ఇవ్వలేదని అన్నారు. మళ్లీ ఇప్పుడు గ్రామసభ నిర్వహించి, ప్రజల నుండి వినతిపత్రాలు సేకరించడం జరిగిందన్నారు. కానీ లబ్ధిదారులకు గుర్తింపు అర్హులను కాకుండా భూమి ఇల్లు లేని వారికి కాదని, పేదలను వదిలేసి భూమి, ఇల్లు ఉన్నవారికి ప్రభుత్వం ద్వారా ఇతర లబ్ధి పొందిన వారికి అర్హులుగా గుర్తించి, వారి పేరున ఇండ్లు కేటాయించుటకు తీర్మానించడం జరిగిందని అన్నారు. అలా కాకుండా మీ దగ్గర ఉన్న సమగ్ర సర్వే నివేదిక ఆధారంగా మళ్లీ గ్రామసభ నిర్వహించి, అర్హులైన పేదలను గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ అశోక్ రెడ్డి, సామ రూపేష్ రెడ్డి, స్వామి యాదవ్, దీపక్, కిష్టు, దండు మధుకర్, గంగన్న పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత

- ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

నవతెలంగాణ-తాంసి



తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని, మానవుని శరీరంలో అన్ని అవయవాల్లో కండ్లు ఎంతో ముఖ్యమైనవని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. సోమవారం పొన్నారి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్‌తో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవునికి కండ్లు ఎంతో ముఖ్యమైనవి వాటిని కాపాడుకోవాలని కండ్లు లేకపోతే జీవితమే శూన్యమని అన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన లేక చిన్న చిన్న లోపాల కారణంగా కంటి చూపును కోల్పోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ అంధత్వం నుండి కాపాడాలని ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఒక మంచి కార్యక్రమం కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. గత సంవత్సరం మొదటి విడతలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడంతో ఎందరో మారుమూల గ్రామాల ప్రజలు కంటి పరీక్షలు చేసుకున్నారు. లోపం ఉన్న వారికి ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. రెండో విడుత ప్రతి గ్రామంలో క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంజీవ్‌రెడ్డి, డాక్టర్ శ్రావ్య, వైస్ ఎంపీపీ రేఖా, ఉపసర్పంచ్ అశోక్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ అరుణ్ కుమార్, నాయకులు శ్రీదర్ రెడ్డి, కృష్ణ, రఘు, దేవేందర్, మహేందర్, అరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

ఎమ్మెల్యే జోగు రామన్న నాయకత్వంలో సోమవారం బంగారిగూడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం, పార్టీల నుండి పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇస్మాయిల్, అరీఫ్, ఉస్మాన్‌లతో పాటు పలువురులో యువకులు, మహిళలకు ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు ఎమ్మెల్యేను శ్రేణులు బారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత పుట్టిన రోజు సందర్భంగా కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసేలా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజల ఆకాంక్షలను పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా ధరలు పెంచుతూ, పోతోందని మండిపడ్డారు. ముఖ్య అవసరాలైన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తోందని అన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వంపై ఎన్ని కుట్రలు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూనే ఉంటుందని హామీ ఇచ్చారు. బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్న తమ ప్రభుత్వానికి మద్దతుగా బీఆర్ఎస్ పార్టీలో చేరడానికి యువత ఎంతో ఆసక్తి చూపుతున్నారని, ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. బంగారిగూడలో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు. అనేక సంఘాలకు, కులాలకు చెందినవారు బంగారుగూడలో నివాసం ఉంటున్నారని అందరి సమస్యలు స్వయంగా పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ గండ్రత్ రమేష్, ఎంసీఏ కుమ్ర రాజు, పట్టణ అధ్యక్షులు అజయ్, పట్టణ మహిళా కార్యదర్శి బొడగం మమత, కో ఆప్షన్ సభ్యులు ఏజాజ్, అనసూయ, నాయకులు జోగు మహేందర్, ఇస్రాల్, సాజిదోద్దీన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సలీం, మంచాల మల్లయ్య, చందన, బుట్టి శివకుమార్, సాయి, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఇంటర్మీడియేట్ వార్షిక పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఇంటర్మీడియేట్ వార్షిక పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు అన్ని పూర్తిచేశామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. సోమవారం రాష్ట్ర ఇంటర్మీడియేట్ విద్యాశాఖ కార్యాలయం నుండి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, ప్రిన్సిపాల్ కార్యదర్శులు జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇంటర్మీడియేట్ విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చ్ 15 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియేట్ వార్షిక పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 19,815 మంది విద్యార్థులు 30 కేంద్రాలలో పరీక్షలు రాయనున్నారని అన్నారు. పరీక్షల నిర్వహణకు ఆయా పరీక్షా కేంద్రాలలో డ్యూయల్ డెస్కులు, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, అత్యవసర సేవలు అందించేందుకు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆయా పరీక్షా కేంద్రాలలో మున్సిపల్, పంచాయతీ సిబ్బందిచే పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. పరీక్షా కేంద్రాలు, ఇతర వివరాలకు జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాశాఖ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 08732-297115, సెల్ నెంబర్ 9848781808 లను సంప్రదించవచ్చని తెలిపారు. 10,022 మంది మొదటి సంవత్సరం, 9,364 మంది రెండవ సంవత్సరం, 429 మంది బ్యాక్‌లాగ్ విద్యార్థులు, పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో పరీక్షలు జరుగుచున్న సమయంలో 144 సెక్షన్ విధించడం జరుగుతుందని, అలాగే జిరాక్స్ కేంద్రాలను మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలలో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టామని, రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్ లు, 30 సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. 9మంది అదనపు సూపరింటెండెంట్లుగా నియమించామని తెలిపారు. అంతకుముందు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించే ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌లను, సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం ఇంటర్ వార్షిక పరీక్షలను కట్టుదిటమైన ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, శిక్షణ సహాయ కలెక్టర్ పి.శ్రీజ, ఆర్డీఓ రమేష్ రాథోడ్, జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి, సి.రవీందర్, జిల్లా విద్యాశాఖ అధికారిణి టి.ప్రణీత, మున్సిపల్, పంచాయతీ, విద్యుత్, పోస్టల్, రవాణా, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

- ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



రైతులు పండించిన ప్రతిగింజను కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్ అన్నారు. ఆమె సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.5,335 మద్దతు ధరతో కొనుగోలు చేస్తోందని అన్నారు. తెలంగాణ సర్కార్ రైతులు పండించిన మొక్క జొన్న, జొన్న, శనగ, వరి, తదితర పంటలను కనీస మద్దతు ధరతో కొనుగోలు చేపట్టిందని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సూచించారు. రైతులు తమ వెంట పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా జిరాక్స్ కాపీ నకళ్లను తమ వెంట తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె వెంట మార్కెట్ కమిటీ చైర్మెన్ శ్రీరామ్ నాయక్, చైర్మెన్ మారుతి డోంగ్రె, సెక్రటరీ రాజేశ్వర్, సర్పంచ్ కోరేంగా గాంధారి పాల్గొన్నారు.

పానాది, నాలా ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-బేల

మండల కేంద్రంలోని సర్వే నెంబరు 44, 46 అనుసంధానంగా ఉన్న పాత పానాది, నాలా ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని రైతు నవాబుద్దిన్ ఖాజీ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్‌కు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా బాధిత రైతు మాట్లాడుతూ 33ఫీట్ల పాత పానాది(దారి), 10 ఫీట్ల నాలాను ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు కబ్జా చేసి, తన సర్వే నెంబరు 49లో కలుపుకున్నాడని తెలిపారు. ఈ ఆక్రమణలో లేఅవుట్ వేసి, ప్లాట్లను విక్రయించాడని పేర్కొన్నారు. దీంతో సర్వే నెంబరు 46 వ్యవసాయ భూమికి రాకపోకల కోసం దారి లేకుండా పోయిందని వాపోయారు. ఈ ఆక్రమణను తొలగించి, సదరు ఉపాధ్యాయుడిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఫిర్యాదు చేసిన వారిలో షేక్ జబీ ఉన్నారు.

నర్సరీపై దృష్టి సారించాలి

నవతెలంగాణ-నార్నూర్

గ్రామాల్లో నిర్మిస్తున్న నర్సరీపై దృష్టి సారించాలని ఎంపీడీఓ కావల రమేష్ సూచించారు. సోమవారం మండలంలోని నాగాల్‌కొండ, బలాన్‌పూర్, గుంజాల గ్రామ పంచాయతీలో నిర్మించిన నర్సరీ పనులను ఏపీఓ సురేందర్‌తో కలిసి సందర్శించారు. నర్సరీలో నాటిన మొక్కలను పరిశీలించారు. ఎండకు మొక్కలు ఎండిపోకుండా రోజు క్రమం తప్పకుండా నీరు పోయాలని నర్సరీలో నిర్లక్ష్యం వహించవద్దని నిర్వాహకులను అదేశించారు. అదేవిధంగా గుంజాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి, మన ఊరు మన బడి కింద చేపట్టిన పనులను పరిశీలించారు. వారి వెంట కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఉపాధ్యాయులు ఉన్నారు.

బాసర భక్తులకు తీరనున్న నీటి కష్టాలు

నవతెలంగాణ-బాసర

సరస్వతి అమ్మవారి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు తాగునీటి నీటి కష్టాలు తీరనున్నాయి. గత పుష్కరకాలంగా తాగునీటికి భక్తులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఆలయంలో ఉత్సవాలు అమ్మవారి పర్వదినాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వేల సంఖ్యలో వచ్చే భక్తులకు ఆలయం తరపున తాగునీరు అందించే సౌకర్యాలు లేక భక్తులు ఇబ్బందులు పడిన ఘటనలు ఉన్నాయి. వేసవి వచ్చిందంటే చాలు భక్తులకు తాగునీటి కోసం పడరాని పాట్లు పడేవారు. దివిస్ కంపెనీకి చెందిన యాజమాన్యం సుమారు రూ.80 లక్షల వ్యయంతో నాలుగు చోట్ల సుమారు లక్ష లీటర్ల నీటి కెపాసిటీతో శుద్ధ జల ప్లాంట్లను ఏర్పాటుకు ముందుకు వచ్చారు. గత రెండు నెలలుగా ఆలయంలో మూడు చోట్ల గోదావరి నది తీరాన ఒకటి నాలుగు చోట్ల శుద్ధ జల ప్లాంట్లను ఏర్పాటు చేశారు. శుద్ధ జల ప్లాంట్ల నిర్వహణను రెండు సంవత్సరాల పాటు దివిస్ కంపెనీ యాజమాన్యమే నిర్వహిస్తునట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు.

నేడు శుద్ధ జల ప్లాంట్లను ప్రారంభించనున్న మంత్రి అల్లోల, ఎమ్మెల్యే విఠల్ రెడ్డి...

సరస్వతి అమ్మవారి సన్నిధిలో భక్తుల సౌకర్యార్థం తాగు నీటి వాటర్ ప్లాంట్లను దివిస్ కంపెనీ వారు ఏర్పాటు చేశారు. అలయ ప్రాంగణంలో నాలుగు తాగునీటి వాటర్ ప్లాంట్లను మంగళవారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు ఆలయ ఈఓ విజయరామరవు తెలిపారు.

17న రాజీవ్ స్వగృహ ప్లాట్ల బహిరంగ వేలం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

17న జరుగనున్న రాజీవ్ స్వగృహ ప్లాట్ల బహిరంగ వేలం పాటలలో ఆసక్తిగల వారు అధిక సంఖ్యలో పాల్గొని, ఎలాంటి చిక్కులు లేని ప్లాట్‌లను సొంతం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. అగ్రజ టౌన్ షిప్‌లోని రాజీవ్ స్వగృహ ప్లాట్లను గత నవంబర్ మాసంలో 362 ప్లాట్లకు బహిరంగ వేలం వేయడం జరిగిందని తెలిపారు. పలు కారణాల వలన 58 ప్లాట్లకు డబ్బులు చెల్లించని కారణంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు తిరిగి ఈ నెల 17న ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బహిరంగ వేలం పాటను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు రూ.10 వేల విలువగల డిమాండ్ డ్రాఫ్ట్‌ను జిల్లా కలెక్టర్, ఆదిలాబాద్ పేరున తీసిన డ్రాఫ్ట్‌ను నిర్ణీత దరఖాస్తు ఫారాన్ని జతచేసి అందజేయాలని తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో దరఖాస్తు ఫారాల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తమ దరఖాస్తులను డిమాండ్ డ్రాఫ్ట్‌తో సహా అందజేయాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. లే అవుట్‌లో మౌళిక సదుపాయాల కల్పనకు అంతర్గత బీటీ రోడ్ల పనులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. మరో రూ.7 కోట్లతో తాగునీరు, విద్యుత్ సరఫరా, మురికి కాలువలు, తదితర పనులను చేపట్టడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా సర్వీస్ రోడ్డు నిర్మాణానికి జాతీయ రహదారుల కార్యాలయానికి ప్రతి పాదనలు పంపించడం జరిగిందని తెలియజేశారు. త్వరలో అట్టి రోడ్డు నిర్మాణానికి అనుమతులు వచ్చే అవకాశం ఉందని సూచన ప్రాయంగా తెలిపారు. ఈ బహిరంగ వేలం పాటలో ఆసక్తి గల వారు పాల్గొని, సొంతింటి ప్లాటును సొంతం చేసుకోవాలని పేర్కొన్నారు.

సిమెంట్ బ్రిక్స్ తయారీ కేంద్రాలను నియంత్రించాలి

నవతెలంగాణ-జన్నారం

మండలంలో సిమెంట్ బ్రిక్స్ తయారీ కేంద్రాలను నియంత్రించాలని, కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి ఐలవేణి నర్సయ్య అన్నారు. సోమవారం మండల ఎంపీడీఓ కార్యాలయంలో(ప్రజావాణి), ప్రజా ఫిర్యాదుల విభాగంలో ఈవోపీఆర్డి రమేష్ ఫిర్యాదు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో విచ్చలవిడిగా సిమెంట్ బ్రిక్స్ తయారు కేంద్రాలు ఏర్పడి, అడ్డగోలుగా దోచుకుంటున్నారన్నారు. గ్రామాల్లో ఉన్న వాగులలో నుంచి గోదావరి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తూ భూగర్భ జలాలు అడుగంటే విధంగా అక్రమ ఇసుక దందాను సాగిస్తున్నారన్నారు. రెవెన్యూ మైనింగ్ పోలీస్ శాఖ అధికారులు స్పందించి వెంటనే అక్రమ ఇసుక దందాను ఆపాలని కోరుతున్నామన్నారు. ఫిర్యాదుల విభాగంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-దండేపల్లి

చుట్టు పక్క మండలాలలో పలుచోట్ల జరుగుతున్న దొంగతనాలతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దండేపల్లి ఎస్సై సాంబమూర్తి కోరారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో దండేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. అపరిచిత వ్యక్తులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ పెట్రోలింగ్ కూడా నిర్వహిస్తామని ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని అన్నారు. ఎవరైనా దూర ప్రాంతాలకు ప్రయాణం చేసినట్లయితే తమ సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని కోరారు. దీంతో వారి ఆస్తులకు రక్షణ కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు. పిల్లలు విలువైన వస్తువులు ఉంచకుండా చూడాలని కోరారు. తాము ఊరెళుతున్న విషయం సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేయాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాలలో మైకుల ధర ప్రజలకు అవగాహన కల్పించారు.

అంగన్‌వాడి కేంద్రాల్లో అక్షరాబ్యాసం

- జడ్పీటీసీ మేడి సునిత తిరుపతి



నవతెలంగాణ-జైపూర్

గ్రామాల వారిగా ఏర్పాటు చేసినటువంటి అంగన్‌వాడి కేంద్రాల ద్వార పిల్లలకు ఆటపాటలతో కూడిన అక్షరాబ్యాసం అలవడుతుందని స్థానిక జడ్పీటీసీ మేడి సునిత తిరుపతి తెలిపారు. షెట్‌పల్లి గ్రామంలోగల అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సామూహిక అన్నప్రాసన, అక్షరాభ్యాసంలో పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో గల పిల్లలకు అన్నప్రాసన చేయించడంతో పాటు పిల్లల చేత అక్షరాలు దిద్దించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టిక ఆహారం అందడంతో పాటు అక్షరాలు నేర్పిస్తారని, తోటి పిల్లలతో కలివిడిగా ఉండేదిధంగా చిన్నారులకు బోదిస్తారన్నారు. ముందుగా అక్షరాలు గుర్తించడం ఆ తదుపరి పలకలపై అక్షరాలు దిద్దించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పరంగా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారం క్రమం తప్పకుండా వారి వయస్సు, బరువును దృష్టిలో పెట్టుకుని వారికి ఆహారాన్ని అందిస్తారని తెలిపారు. తల్లితండ్రులు విధిగా తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని, ఇక్కడి నుండి పాఠశాల వైపులు అడుగులు పడుతాయని తెలిపారు.

వేతనాలు ఇవ్వాలని ఎంపీడీఓకు వినతి

నవతెలంగాణ-కాసిపేట

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎంఏ అలీంకు ముత్యంపల్లి, చిన్న ధర్మారం గ్రామ పంచాయతీల కార్మికులు వినతిపత్రం అందించారు. జీతాలు ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని, జీతాలు సకాలంలో వచ్చేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు మల్లేశ్, కరీం, తిరుపతి, లక్ష్మణ్, మల్లేశ్, చంద్రయ్య, లక్ష్మీ పాల్గొన్నారు.

పొన్కల్ పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శిగా ఆర్.రాహుల్

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని పోన్కల్ గ్రామ పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శిగా ఆర్.రాహుల్‌ను నియమిస్తూ జిల్లా కలెక్టర్, సంతోష్ నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని పోన్కల్ గ్రామ పంచాయతీలో ఆయన ఇన్‌ఛార్జి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జక్కు భూమేష్, పంచాయతీ సిబ్బంది నూతన ఈఓ రాహుల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు.

ఘనంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-జైపూర్

మండల పరిధి ఇందారం-1ఏ, ఓపన్‌కాస్ట్ గని కార్మికులు సోమవారం ఎమ్మెల్సీ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గని ఆవరణలో కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిన టీబీజీకేఎస్ నాయకులు స్థానికంగా ఉన్నటువంటి దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ కవితపై వస్తున్న తప్పుడు ఆరోపనలు సమసిపోవాలని ఆలయంలో పూజలు నిర్వహించారు. తమ నాయకురాలిపై వచ్చిన ఆరోపనల్లో నిజం లేదని నిజాయితిగా బయటకు వస్తుందని టీబీజీకేఎస్ పిట్ కార్యదర్శి రత్నాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, రామస్వామి, గోలి రవి, దేవేందర్ రెడ్డి, యాకూబ్ అలీ పాల్గొన్నారు.

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సర్వే పై కలెక్టర్‌కు వినతి పత్రం

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో డబుల్ బెడ్‌రూమ్ సర్వేలో జరిగిన అవకతవలపై సోమవారం జిల్లా కలెక్టర్‌కు సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం సీపీఐ పట్టణ కార్యదర్శులు మిట్టపెల్లి శ్రీనివాస్, కమేర దుర్గ రాజులు మట్లాడుతూ జిల్లా స్థాయి అధికారిచే విచారణ జరిపి మళ్లీరీ సర్వే నిర్వహించి లబ్ది దారులకు న్యాయం చేయాలని కోరారు. గతంలో జరిగిన సర్వేలో నిజమైన అర్హులను అనర్హులుగా అనర్హులను అర్హులుగా ప్రకటించడం వల్ల లబ్ది దారులకు నష్టం జరిగిందని తెలిపారు. స్పందించిన కలెక్టర్ జిల్లా స్థాయి అధికారి ద్వారా సర్వే నిర్వహించి లబ్ది దారులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో దేవి పోచన్న మారపెల్లి రవి, కోడి వెంకటేశం, దుర్గం బాలకృష్ణ, కుర్ర అంజి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-జన్నారం

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన లకావత్ బాలునాయక్ కుటుంబానికి సోమవారం చింతగూడ ఫౌండేషన్, గ్రామ అభివృద్ధి కమిటీ రూ.34,100 ఆర్థిక సహాయం అందజేశారు. పెద్దల సమక్షంలో మృతుని భార్యకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుతారి వినయ్‌కుమార్, సర్పంచ్ ఆరె జ్యోతిశిరీష్, మేడ మురళీధర్, బీవీఎస్ నాయక్, సహకార సంఘం చైర్మన్ నాసాని రాజన్న, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కాటెపల్లిలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-బెజ్జూర్

మండలంలోని కాటెపల్లి గ్రామంలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ రోజారమణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు శిబిరాన్ని ప్రవేశపెట్టిందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలతో పాటు మందులు అందజేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. కంటి సమస్యలతో బాధపడుతూ ఇబ్బంది పడుతున్న నిరుపేదల కోసం ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు, స్థానిక సర్పంచ్ భీంరావు, డాక్టర్ సాయికృష్ణ, బీఆర్ఎస్ నాయకులు సకారాం, రాజారాం, వెంకన్న, తులసీరామ్, లాలయ్య పాల్గొన్నారు.

అడ్డుగోడలను తొలగించాలని ఆందోళన

- రోడ్డుపై డీజీల్ పోసి నిప్పటించడంతో ఉద్రిక్తత
- ఎస్పీఎం వైఖరిని నిరసిస్తూ బీజేపీ, సీపీఐ(ఎం) సంఘీభావం



నవతెలంగాణ-కాగజ్‌నగర్

పట్టణంలోని సిర్పూరు పేపర్ మిల్లు యాజమాన్యం ఏకపక్షంగా నిర్మించిన అడ్డుగోడలను తొలగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కాగజ్‌నగర్ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. స్థానిక ఈఎస్ఐ ఆస్పత్రి మూలమలుపు వద్ద ఎస్పీఎం యాజమాన్యం నిర్మించిన అడ్డుగోడలను తొలగించాలని డిమాండ్ చేస్తూ లారీల యాజమానులు, డ్రైవర్లతో పాటు 29వ వార్డు కౌన్సిలర్ వెన్న సంగీత రాస్తారోకో చేపట్టారు. ఈ రాస్తారోకోకు పలువురు కౌన్సిలర్లు కూడా సంఘీభావం తెలిపారు. రోడ్డుకు అడ్డంగా లారీలను నిలిపివేసి యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అదే సమయంలో తహసీల్దార్ ప్రమోద్ కార్యాలయానికి వెళుతుండడంతో ఆయన వాహనాన్ని కూడా అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ అంజయ్య సంఘటనాస్థలానికి వచ్చి లారీ అసోషియేషన్ అధ్యక్షులు కిషోర్‌బాబుతో మాట్లాడారు. ఎస్పీఎం యాజమాన్యం రహదారులపై అడ్డగా నిర్మించిన గోడల విషయాన్ని అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయికి విన్నవించామని, కలెక్టర్‌ను సంప్రదించిన తర్వాత తగు చర్య తీసుకుంటామని కమిషనర్ చెప్పినా లారీ యాజమానులు వినలేదు. వెంటనే గోడ తొలగించాలని, లేనిపక్షంలో తామే కూల్చివేస్తామని హెచ్చరించారు. అదే సమయంలో డీజీల్ క్యాన్ అక్కడికి తీసుకురావడంతో ఎస్సై చంద్రశేఖర్ అడ్డుకున్నారు. తోపులాటలో డీజీల్ రోడ్డుపై పడింది. దానికి నిప్పంటించడంతో రోడ్డుపై పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. దీనితో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం డీఎస్పీ కరుణాకర్ అక్కడికి చేరుకొని రహదారులకు అడ్డంగా నిలిపి ఉంచిన లారీలను తొలగించారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా రోడ్డుకు ఒక పక్క ధర్నా చేయాలని సూచించడంతో అసోషియేషన్ సభ్యులు శాంతియుత ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా కిషోర్‌బాబు మాట్లాడుతూ పట్టణంలో రోడ్లు ఇరుకుగా మారి తరచుగా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని, ఇదే సమయంలో పేపర్ మిల్లు యాజమాన్యం గత కొన్నేళ్లుగా ప్రజలు రాకపోకలు సాగించే రోడ్లను తమ రోడ్లుగా పేర్కొంటూ అడ్డుగా గోడలు నిర్మించిందని అన్నారు. అడ్డుగోడల నిర్మాణానికి మున్సిపల్ అధికారుల అనుమతి ఉందా అని ప్రశ్నించారు. తమ లారీల రాకపోకలకు కూడా తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని, వెంటనే ఈ గోడలను కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఎస్పీఎం యాజమాన్యంతో మాట్లాడి 15 రోజులలో సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తానని సీఐ స్వామి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి నిజాం, ఉపాధ్యక్షులు షమా, సభ్యులు పాషా, సయ్యద్ ఖయ్యూం, ఉస్మాన్, అమీర్ పాల్గొన్నారు.



బీజేపీ, సీపీఐ (ఎం) సంఘీభావం

కాగా ఈ రాస్తారోకోకు బీజేపీ, సీపీఐ (ఎం) సంఘీభావం తెలిపాయి. బీజేపీ నాయకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ముంజం ఆనంద్‌కుమార్‌లు సంఘటనాస్థలానికి వచ్చి లారీ అసోషియేషన్ సభ్యులకు మద్దతు తెలిపారు. ప్రజల సంక్షేమం విషయంలో మిల్లు యాజమాన్యం ఓంటెద్దు పోకడలకు పోతోందని మండిపడ్డారు. తమ ఆస్థుల పేరిట పట్టణంలోని రోడ్లపై అడ్డుగోడలు నిర్మిస్తున్నా అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. ఈఎస్ఐ మూలమలుపు వద్ద నిర్మించిన అడ్డుగోడను తొలగించే ప్రయత్నం చేసిన ముంజం ఆనంద్‌కుమార్‌ను సీఐ బుద్దె స్వామి అడ్డుకున్నారు. దీనితో కొద్దిసేపు వాగ్వివాదం చోటు చేసుకుంది. గడువులోగా గోడలు తొలగించని పక్షంలో తాము తిరిగి ఆందోళన చేపడుతామని బీజేపీ, సీపీఐ (ఎం) నాయకులు స్పష్టం చేశారు.



విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-జైపూర్

సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సింగరేణి సీఎండీతో పాటు కార్మిక సంఘాల నాయకులను కలిసి సోమవారం వినతీ పత్రం అందజేశారు. ప్రకృతికి విరుద్ధంగా 35-40 సంవత్సరాలు సంస్థ మనుగడ కోసం పని చేసిన ఉద్యోగుల సమస్యల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేధన వ్యక్తం చేశారు. పదవీ విరమణ పొంది వివిధ ఏరియాలు, ప్రాంతాలలో స్థిరపడిన కార్మికులు వైద్యం కోసం సింగరేణి ఏరియా ఆస్పత్రుల ద్వార నెలసరి మందులు తీసుకోవడం ఇబ్బందిగా మారిందని తెలిపారు. అతి తక్కువ పింఛన్‌తో దూర ప్రాంతాల నుంచి వ్యయ ప్రాయాసాలతో రాకపోకలు సాగించడం సమస్యగా మారిందని పేర్కొంటున్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, కార్మికుల సౌకర్యార్థం హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, మంచిర్యాల తదితర పట్టణాలలో ఉచితంగా అన్ని రకాలైన, అపరిమిత వైద్య సదూపాయాలు కల్పించాలని కోరారు. రూ.40 వేలు చెల్లించి మెడికల్ కార్డు పొందిన విశ్రాంత ఉద్యోగులు, వితంతువులు సింగరేణి ఏరియా ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారి మెడికల్ కార్డ్ నుండి నిమ్స్ టారిఫ్‌లో 40 శాతం రికవరీ చేయడం ద్వార వారికి కెటాయించిన రూ.5 లక్షలు, రూ.8 లక్షల పరిమితి పూర్తవుతుందని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఒప్పంద ఆసుపత్రుల్లో వైద్య సౌకర్యం కోల్పోయే ప్రమాదమున్నందున సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కోరుతూ టీబీజీకేఎస్ అధ్యక్షులు వెంకట్రావు, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్, బీఎంఎస్ అధ్యక్షులు సత్తయ్య, సీఐటీయూసీ అధ్యక్షుడు తుమ్మల రాజిరెడ్డి, ఐఎఫ్‌టీయూ నాయకులు సాదినేని వెంకటేశ్వర్ రావులకు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రామచందర్‌రావు, ఉపాధ్యక్షులు అళవందార్ వేణుమాధవ్, ప్రధాన కార్యదర్శి బూపెల్లి బానయ్య, కోశాధికారి విజయ్ బాబు, సంయుక్త కార్యదర్శి నర్సింగ్‌రావు, సభ్యులు ఎన్‌వీ రాజిరెడ్డి, శర్మ పాల్గొన్నారు.

పెండింగ్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్



నవతెలంగాణ-మంచిర్యాల

తెలంగాణ ఆశ్రమ గిరిజన పాఠశాల, హాస్టల్ అవుట్ సోర్సింగ్, డైలీ వైజ్ వర్కర్స్ యూనియన్ (సీఐటియు) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ ఏవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి గిరిజన ఆశ్రమ పాఠశాల, హాస్టల్స్ లో పనిచేసే అన్ని రకాల వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, ప్రతి నెల వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణకు ఇబ్బందిగా మారిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అవుట్సోర్సింగ్,డైలీ వైస్, పార్ట్ టైం రద్దుచేసి, అందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి. తపాల శాఖ ప్రవేశపెట్టిన రూ.399 ప్రీమియాన్ని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి చొరవ తీసుకొని ప్రతి వర్కర్‌కు ప్రీమియం కట్టి ఇవ్వాలని కోరారు. గత 3నెలల ఏరియార్స్,4 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, ప్రతి వర్కర్ కు యూనిఫామ్, ఐడి కార్డులు, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. కరోనా సమయంలో పనిచేసిన వేతనాలు వెంటనే చెల్లించాలి. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు స్వాతి, నాయకులు భాగ్య, ముత్తక్క, లక్ష్మి పాల్గొన్నారు.

'లబ్దిదారుల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నాం'

నవతెలంగాణ-జన్నారం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టి డబుల్ బెడ్‌రూమ్, దళిత బంధు పథకాల లబ్దిదారుల ఎంపికలో పారదర్శకంగా వ్యహరిస్తున్నామని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఏఆర్ఎస్ కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కొంతమంది నాయకులు పనిగట్టుకొని తమపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. దళిత బంధు పథకంలో అర్హులైన వారిని గుర్తించి ఎలాంటి అవకతవకలు జరగకుండా పేద దళితులకే అందిస్తామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో లబ్దిదారులు దళారుల చేతుల్లో మోసపోకుండా ఉండడానికి లక్కీ డ్రా ద్వారా ఇండ్లను కేటాయిస్తామని తెలిపారు. పేదలకు అందించే ప్రభుత్వ సంక్షేమ పథకాల పేరుతో అక్రమంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. తీసుకున్న వారిపై ఇచ్చిన వారిపై పోలీసు కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. లబ్దిదారులు ఎవరికి కూడా డబ్బులు ఇవ్వకూడదని సూచించారు. పొన్కల్ గ్రామపంచాయతీలోని సర్వేనెంబర్ 200లో ఉన్న ఊర చెరువుపై కూడా అసెంబ్లీలో చర్చించడం జరిగిందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా చూస్తామన్నారు. అలాగే కిస్ట పూర్ ఊర చెరువును కూడా కబ్జా చేశారని తమ దృష్టికి వచ్చిందన్నారు. వెంటనే దానిపై కూడా చర్యలు తీసుకుంటామని హామీ స్పష్టం చేశారు. కబ్జాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం ఉన్నవారికి రూ.మూడు లక్షలు అందించి వారికి ఇంటి నిర్మాణానికి తోడ్పాటు అందిస్తామన్నారు. గృహలక్ష్మి పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు, గుర్రం రాజారాంరెడ్డి, సూలువ జనార్ధన్, వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, కోఆప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోర్ల రాజేష్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్, నాయకులు భరత్ కుమార్, నరసగౌడ్, జంగం రవి, రాకేష్ భరత్ నాయక్, బీవీఎస్ నాయక్, రాజు నాయక్, దాన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు మండల మహాసభను విజయవంతం చేయండి

- సీఐటీయూ జిల్లా నాయకులు వెలిశాల కృష్ణమాచారి

నవతెలంగాణ-దహెగాం



మండలకేంద్రంలో మంగళవారం నిర్వహించే సీఐటీయూ మండల మహాసభను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు వెలిశాల కృష్ణమాచారి అన్నారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాలరు. భవన నిర్మాణ కార్మికుల హక్కుల సాధనకు సీఐటీయూ పోరాడుతోందన్నారు. మండలంలోని భవన నిర్మాణ కార్మికులు, తాపీమేస్త్రీలు, పెయింటింగ్, రాడ్‌బెండర్స్, కార్పెంటర్, పెయింటర్స్, మార్బుల్, ఎలక్ట్రికల్, ప్లంబర్, వెల్డర్స్, పీఓపీ, ఇటుకబట్టి, కంకర కార్మికులతో పాటు ఇతర నిర్మాణ రంగాల నుంచి పెద్దఎత్తున కార్మికులు హాజరుకావాలన్నారు. మండలకేంద్రంలోని రైతువేదిక వద్ద మహాసభను నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు అంజయ్య, మహేష్, శంకర్, చంద్రయ్య, నరేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎలుకపెల్లి గ్రామానికి చెందిన చిలువేరు భాస్కర్ శారద పదో తరగతి విద్యార్థులు 56 మందికి సోమవారం పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. గతంలో పాఠశాలలో వారి కుమార్తె చిలువేరు సుకన్య చదివి అకాల మరణం చెందగా ఆమె జయంతి సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ పోశన్న, ప్రధానోపాధ్యాయుడు నాగేష్, ఉపాధ్యాయులు శ్రీధర్, లక్ష్మి, కళావతి, భారతి, రమాదేవి, విజయ్, శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.

బైండోవర్ ఉల్లంఘన కేసులో రూ.లక్ష జరిమానా

నవతెలంగాణ-జైనూర్

మండలకేంద్రంలో అక్రమంగా నాటుసారా విక్రయిస్తూ పట్టుబడగా బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులో ఒకరికి రూ.లక్ష జరిమానా విధించినట్టు జైనూర్ తహసీల్దార్ సమీర్ హైమద్‌ఖాన్ తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రంలోని రాంనగర్(కాలేజ్‌గూడ)కు చెందిన సవార్ తాయాబాయి గతకొన్ని రోజుల క్రితం నాటుసారా అమ్మడంతో ఆమె ఇంటిపై దాడిచేసి నాటుసారా అమ్ముతున్నందుకు కేసు నమోదుచేసి ఆమెను బైండోవర్ చేసినట్టు తెలిపారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి మళ్లీ రాంనగర్(కాలేజ్‌గూడ)లో నాటుసారా అమ్మడంతో బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు ఆమెకు రూ.లక్ష జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన డీఎఫ్ఓ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా అటవీ శాఖ అధికారిగా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన నీరజ్ కుమార్ టిబ్రేవాల్ సోమవారం జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని అటవీ శాఖకు సంబంధించి పలు అంశాలు వారి మధ్య చర్చకు వచ్చినట్లు తెలిసింది.

క్రికెట్ టోర్నమెంటు ప్రారంభం

నవతెలంగాణ-బెజ్జూర్

మండలంలోని అంబగట్టు గ్రామంలో కోనేరు యువసేనా ఆధ్వర్యంలో సోమవారం క్రికెట్ టోర్నమెంటును మండల కోఆప్షన్ సభ్యుడు బశరత్‌ఖాన్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి, నాయకులు సకరం పురుషోత్తం పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను సోమవారం కాగజ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్సీ బాలికల వసతి గృహంలో భారత జాగృతి జిల్లా అధ్యక్షులు పర్శ చంద్రశేఖర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేసిన ఘనత కవితకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి అధికార ప్రతినిధి చింతల రవి, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మల్లీశ్వరి, మండల కన్వీనర్ శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమాధికారి చందన పాల్గొన్నారు.

టీఎన్‌జీఓ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

టీఎన్‌జీఓ 2023 నూతన క్యాలెండర్ సోమవారం ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్, అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ కుమరంభీం జిల్లా అధ్యక్షుడు సీడం పోచయ్య, కార్యదర్శులు లింగాల రాజశేఖర్, మహిళా వైస్ ప్రెసిడెంట్ కరుణశ్రీ, ట్రెజరర్ పృథ్వి కుమార్, మధుకర్, హెచ్ డబ్ల్యు ప్రెసిడెంట్ శ్రీనివాస్, చందన, కౌసల్య, అంకుష్, గురువయ్య, రఫత్, కీర్తి పాల్, టీఎన్‌జీఓ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూశించిన వ్యక్తికి ఏడాది జైలు

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని ఇందాని గ్రామానికి చెందిన గుర్నులే పోశాలుకు ఎస్సీ, ఎస్టీ కమీషన్ ప్రధాన న్యాయమూర్తి ఒక సంవత్సరం జైలుశిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించినట్టు ఎస్సై సాగర్ తెలిపారు. గుర్నులే పోశాలు తనను కులంపేరుతో దూశించాడని 2010లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై చంద్రశేఖర్ కేసునమోదు చేశారు. ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేయగా అప్పటి డీఎస్పీ సత్యనారాయణ విచారణ చేపట్టి నివేదిక అందించారు. సోమవారం లైజన్ ఆఫీసర్ ఈశ్వర్‌సింగ్ ఏఎస్ఓ ముందు ప్రవేశపెట్టగా నేరం రుజువు కావడంతో సోమవారం ఎస్సీ, ఎస్టీ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి సతీష్‌కుమార్ సెక్షన్ 3(1 ఎస్) ఎస్సీ, ఎస్టీ (పీఓఏ) యాక్టు ప్రకారం నింధితుడికి జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్టు ఎస్సై తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-బెజ్జూర్

మండలకేంద్రానికి చెందిన సూర్ల శంకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స చేయించుకొని ఇంటికి రావడంతో సోమవారం బీఎస్పీ సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎండీ హర్షద్ హుస్సేన్ ఆయనను పరామర్శించారు. అనంతరం బాధితుడు శంకర్‌కు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట బీఎస్పీ నాయకులు సల్మాన్, ఇస్తారి, కార్తీక్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆడ పిల్లలు, మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని వాటిపై అవగాహన ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని షీటీమ్ ఇన్‌చార్జ్ ఏఎస్సై సునీత అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని బంగారిగూడలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీ విద్యార్థులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీమ్ ఇన్‌చార్జీ ఏఎస్సై సునీత మాట్లాడుతూ ఎవరైనా ఆకతాయిలు ఇబ్బందులకు గురి చేసిన వెంటనే భయపడకుండా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని అన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. సైబర్ నేరాలు, 1930 నెంబర్ బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, క్యూఆర్ కోడ్, పోక్సో యాక్ట్, చట్టాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా ఇబ్బందులకు గురైన వెంటనే షీటీమ్ నెంబర్ 8712659953 ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

సివిల్ విభాగంలో రక్షణ వారోత్సవాలు

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వ్యాప్తంగా సివిల్ విభాగంలో మొదటిసారిగా రక్షణ వారోత్సవాలను సోమవారం నుండి నిర్వహించబడుతుంది. అందులో భాగంగా సోమవారం శ్రీరాంపూర్ ఏరియాలోని కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ లో రక్షణ వారోత్సవాలను రక్షణ వారోత్సవాల కమిటీ కన్వీనర్ కె వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని సివిల్ విభాగాలలో రక్షణ వారోత్సవాలు, ప్రతిజ్ఞ ఉద్యోగులందరితో జరుగుతుందని పేర్కొన్నారు. సివిల్ విభాగానికి కూడా సేఫ్టీ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ రక్షణ వారోత్సవాల కమిటీ మెంబర్లు డిప్యూటీ ఎస్ఈ(సివిల్) బి.రాము, డీజీఎం(ఈ అండ్ ఎం)రామనాథం, డీజీఎం ఐఈడి చిరంజీవులు, డీజీఎం సివిల్ శివరావు తదితరులు ఉన్నారు.

భగీరథ కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ హేమంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల 4నెలల పెండింగ్ జీతాలు వెంటనే అందించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించడంతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు శ్రద్ధ చూపాలని, లేదంటే ఉద్యమం ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, జిల్లా కోశాధికారి సిహెచ్ బాలేష్, జిల్లా ప్రచార కార్యదర్శి చందు, జిల్లా కార్యదర్శి జె.సంతోష్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు అవగాహన



నవతెలంగాణ-కౌటాల

ఉపాధి హామీ కూలీల సోమవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ నరసింహస్వామి అవగాహన కల్పించారు. డబ్బా గ్రామంలో ఖాతాదారులకు అవగాహన కల్పించడానికి గ్రామానికి వెళ్లగా అందరూ ఉపాధిహామీ పనులకు వెళ్లడంతో కూలీల వద్దకే వెళ్లి అక్కడే అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరు బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని, ఎవరి ఆర్థిక స్తోమతను బట్టి వారి డబ్బులు జమచేసుకుంటూ ఉండాలని కూలీలకు సూచించారు. ఖాతాదారులు ఆధార్‌కార్డు, పాన్‌కార్డు అనుసంధానం చేసుకోవాలని, అలా చేయడం వల్ల వేలిముద్ర ద్వారా గ్రామంలోని సీహెచ్‌సీ పాయింట్ వద్ద డబ్బులు తీసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలను కలిగి ఉండాలని సూచించారు. ఎస్‌బీఐ జనరల్స్ ద్వారా సంవత్సరానికి రూ.వెయ్యి కట్టడం వల్ల ఏదైన ప్రమాదం జరిగితే రూ.20 లక్షల ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలియజేశారు. పత్తికి గిట్టుబాటు ధర లేకపోవడంతో అమ్మడం లేదని, పత్తి అమ్మిన రైతులందరు తమ ఖాతాల్లో జమ చేసుకుంటే డబ్బులకు సెక్యూరిటీ ఉంటుందని సూచించారు.

రైలు కిందపడి మహిళ మృతి

నవతెలంగాణ-తాండూర్

అనుమానాస్పద స్థితిలో రైలు కిందపడి శ్రీలత(25) మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..భీమిని మండలం జనకాపూర్ గ్రామానికి చెందిన ఈమెకు తాండూర్ బేస్తవాడకు చెందిన పెద్దబోయిన మహేందర్‌తో రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. అప్పట్నుండి భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఆదివారం ఇంట్లో నుండి బయటికి వెళ్లి తిరిగి రాకపోవడంతో భర్త మహేందర్ కుటుంబీకులతో కలిసి అన్నిచోట్ల వెతికారు. పాత గోదాం వెనకాల గల రైల్వే ట్రాక్‌పై శ్రీలత మృతదేహం కనిపించింది. ఆమె మృతిపై అనుమానం ఉండడంతో కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై సమ్మయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇండ్ల కేటాయింపు రద్దు చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కాగజ్‌నగర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు రద్దు చేసి అర్హులకు మాత్రమే ఇండ్లు అందించాలని సిర్పూర్ నియోజకవర్గం బీజెపి నాయకుడు పాల్వాయి హరీష్ బాబు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ హేమంత్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాగజ్‌నగర్ పట్టణంలో ఇటీవల డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు లోపభూయిష్టంగా, అవినీతిమయంగా జరిగిందని తెలిపారు. ఎక్కడా పారదర్శకతను పాటించలేదని, 5372 మంది నిరుపేదలు దరఖాస్తు చేసుకుంటే కేవలం 919 మంది మాత్రమే అర్హులుగా తేల్చడం అన్యాయమన్నారు. అందులో నుండి వార్డుకు 9 మంది చొప్పున లాటరీ తీయడం జరిగిందని తెలిపారు. అర్హులను గుర్తించే ప్రక్రియ లోపాభూయిష్టంగా జరిగిందని తెలిపారు. వెంటనే కేటాయింపులను రద్దు చేసి, పూర్తి స్థాయి విచారణ జరిపి, అర్హులను గుర్తించే ప్రక్రియను మళ్లీ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల విశ్వేశ్వర్, సర్పంచ్ ధోతుల శ్రీనివాస్, బూరం రాజు, అన్నం మారయ్య, సందెల సంతోష్, మేకల పోషం పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని బెండారా గ్రామంలో దీపక్ ముండె యువసేన ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్ క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. వివాదాలకు తావులేకుండా స్నేహపూర్వక వాతావరణంలో క్రికెట్ పోటీలు నిర్వహించుకోవాలని కోరారు. టోర్నమెంటులో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.33,333, ద్వితీయ బహుమతి రూ.11,111 అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అన్నారావు, గణేష్, పాండు, నాందేవ్, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బోర్కడే హేమంత్
- ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

గ్రామాల్లో అభివృద్ధిపై ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ప్రభుత్వ పనుల నిర్వహణ పక్కాగా ఉండాలని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ ఆదేశించారు. మండలాల్లో ఉన్న క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డుల నిర్వహణపై అదనపు కలెక్టర్ చాహత్ బాజ్పేయి తో కలిసి అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీవోలు, ఏపీఎంలతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పరిస్థితిపై పంచాయతీ కార్యదర్శులతో పాటు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రకృతి వనాల్లో ఎప్పటికప్పుడు పెరుగుతున్న పిచ్చి మొక్కలు తొలగించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో ప్రతి ఒక్కరికి పూర్తి స్థాయిలో పని దినాలు కల్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆధార్ నమోదు ప్రక్రియ వందశాతం పూర్తి కావాలన్నారు. కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని తెలిపారు. త్వరలో అన్ని గ్రామ పంచాయతీల్లో పర్యటిస్తానని ఎక్కడైనా పారిశుధ్య నిర్వహణ లోపం



కనిపిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్, డిపిఓ రమేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమ్మె కాలపు ఒప్పందాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ - రెబ్బెన

నర్సరీ కార్మికులు సెప్టెంబర్‌లో 18రోజుల పాటు చేసిన సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం సింగరేణి బెల్లంపల్లి ఏరియా ఫారెస్టు ఆఫీసర్ నవీన్‌కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ సింగరేణిలో సుమారుగా 10 ఏండ్ల నుండి నర్సరీ కార్మికులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పని చేస్తున్నారన్నారు. ఏరియా అభివృద్ధి చెందడంలోనూ, లాభాలు రావడంలోనూ



అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. సింగరేణి యాజమాన్యం నర్సరీ కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తుందన్నారు. 18 రోజులు సమ్మె చేసినప్పుడు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఐదు నెలలు అవుతున్నా అమలు చేయడం లేదన్నారు. దీంతో కార్మికులందరు అసంతృప్తితో ఉన్నారని, ఇప్పటికైనా మేనేజ్‌మెంట్ వెంటనే సమ్మెకాలంలో కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నర్సరీ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించాలని, అన్‌సీఎడ్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జె శంకర్, నర్సరీ కార్మికులు అర్చన, స్రవంతి, సంగీత, సాయి, కృష్ణ, తిరుపతి పాల్గొన్నారు.

చైర్ కార్ సిస్టంను పున: ప్రారంభించిన జీఎం



నవతెలంగాణ-నస్పూర్

గత కొద్దిరోజులుగా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-7 గని మ్యాన్ రైడింగ్ చైర్‌కార్ సిస్టం సాంకేతిక లోపంతో పనిచేయక దానికి మరమ్మత్తులు చేయించి తిరిగి సోమవారం శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవ్ రెడ్డి పున: ప్రారంభించారు. చైర్ కార్ సిస్టంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీరాంపూర్ ఏరియా జీఎం మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం సాంకేతిక లోపాల వల్ల మ్యాన్ రైడింగ్ చైర్ కార్ సిస్టంను డీడీఎంఎస్ అధికారులు కార్మికుల రక్షణ దృష్టిలో పెట్టుకొని నిలిపివేయడం జరిగిందని తెలిపారు. డీడీఎంఎస్ అధికారుల సలహాలు సూచన మేరకు 175 హెచ్ పి సామర్థ్యం కలిగిన హాలర్ ఏర్పాటు చేసి భారతదేశంలోనే సింగరేణి రంగంలో ఎక్కడ లేని విధంగా చైర్ కార్ సిస్టంకు స్లో మోషన్ బ్రేకింగ్ సిస్టన్ని ఏర్పాటు చేశామని, డీడీఎంఎస్ అధికారుల అనుమతులతో మాన్ రైడింగ్ చైర్ కార్ సిస్టం ని పున: ప్రారంభించడం జరిగింది అని అన్నారు. ఇంతకాలం ఓపికగా ఉండి గని అధికారులకు సహకరించిన కార్మికులకు, అన్ని సంఘాల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బెల్లంపల్లి రివిజన్ సేఫ్టీ జీఎం జాన్ ఆనంద్, ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ జీఎం జి.సూర్య కుమార్, అడిషనల్ ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ జీఎం జి.రమేష్ బాబు గుర్తింపు సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్, ఏజెంట్ సత్యనారాయణ, గని మేనేజర్ సాయి ప్రసాద్, రక్షణ అధికారి రవిశంకర్, గుర్తింపు సంఘం ఫిట్ సెక్రెటరీ మేండే వెంకటి, ఏరియా సెక్రెటరీ అశోక్ పాల్గొన్నారు.

జోడో పాదయాత్రను విజయవంతం చేయాలి

- కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య

నవతెలంగాణ-ఉట్నూర్

హాత్ సే హాత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య అన్నారు. సోమవారం స్థానిక ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్క నాయకత్వంలో హాత్ సే హాత్ జోడో పాదయాత్ర జిల్లాలో బోథ్ నియోజకవర్గంలో బజార్‌హత్నూర్ మండలంలోని పిప్పిరి గ్రామంలో ప్రారంభం అవుతుందని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని బోథ్, ఖానాపూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గాలలో పాదయాత్ర ఉంటుందని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలతో మమేకమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర సాగుతుందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ దళితులను మోసం చేసి ఓట్లు దండుకొని, రెండుసార్లు అధికారాన్ని చేపట్టారని అన్నారు. దళితుడిని సీఎం, దళితులకు మూడెకరాల భూమి,



అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, అందరికి దళితబంధు పథకాన్ని వర్తింపజేస్తానని ప్రగాల్భాలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి, అంబేద్కర్ పేరు మీద మరొకసారి దళితులను మోసం చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. దళితులందరూ బీఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, జిల్లాలో ఈనెల 16నుంచి ప్రారంభమయ్యే హాత్ సే హాత్ జోడో కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్, గిరిజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి జాదవ్ సునీల్, జిల్లా నాయకులు ప్రభాకర్, దిలీప్, సిరాజ్ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న స్వచ్ఛంద సంస్థలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిమ్స్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా సిరొంచ తాలూకా, కోపెల గ్రామ నివాసితురాలు మున్ని బేగం అనే వృద్ధురాలు ఆదివారం రాత్రి మృతి చెందారు. అయోమయ స్థితిలో ఉన్నా ఆమె భర్త గఫర్ షేక్, ఇప్పుడు ఏం చేయాలోనని రోధిస్తూ ఉండగా ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన సద్దాం అనే యువకుడు బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్‌కు ఫోన్ ద్వారా విషయం తెలపడంతో సోమవారం జిల్లా కేంద్రంలోని హుమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఇంతే కాబ్లం, సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఖాజా సిరాజుద్దీన్‌లతో చర్చించి, అంత్యక్రియలకు ఏర్పాట్లు చేసి ఇస్లాం మతాచార ప్రకారం జిల్లా కేంద్రంలో స్థానిక ఈద్గా మైదానంలో పూర్తి చేశారు. సేవా ఫౌండేషన్‌కు చెందిన సభ్యులు మొహమ్మద్ ఖలీద్, ఇమ్రాన్ ఖాన్, తబ్రీజ్ ఖాన్, ఆఫీజ్, సమీర్, మొహమ్మద్ నవీద్, బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ప్రమోద్, శంకర్, దమ్మ కీర్తి, ఇర్షాద్ పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ మిషన్‌పై అవగాహన

నవతెలంగాణ-దిలావర్‌పూర్



నర్సాపూర్(జి)లో కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు రైతువేదికలో మూడు రోజులపాటు జరిగే స్వచ్ఛ భారత్ మిషన్(గ్రామీణ)పై అవగాహన సదస్సును సోమవారం ఎంపీపీ కొండ్ర రేఖా రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్బీఎం కన్సల్టెంట్ అబ్జర్వర్, ట్రైనర్ ఎల్. గంగాధర్ ఈజీఎస్, సెర్ప్ కార్యకలాపాలు, సఖీ, ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వనజ, ఎంపిఓ శ్రీనివాస్‌గౌడ్, ఏపీఓ సుగుణ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళా సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తలమడుగు



ఖోడద్ గ్రామంలో కొత్తగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిధుల నుండి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి జరగాలని సీఎం కేసీఆర్ కోరుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, సర్పంచ్ ఆనంద్, కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిలుకూరి లక్ష్మారెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ శివరాం, ఎంపీడీఓ రమాకాంత్, బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్, ఎంపీటీసీలు గోదావరి కమలాకర్, వెంకన్న యాదవ్, కోఆప్షన్ సభ్యులు బాబుఖాన్, మండల కన్వీనర్ తోట వెంకటేష్, గ్రామస్తులు వెంకట్‌రెడ్డి, దేవిదాస్, సంతోష్, గ్రామస్తులు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ఒకరు మృతి

నవతెలంగాణ-ఉట్నూర్

తేనె తీసే సమయంలో ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి పడి ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఏఎస్సై దిలీప్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కామాయిపేట గ్రామానికి చెందిన టెకం దేవురావ్(57), మరో ముగ్గురుతో కలసి ఆదివారం రాత్రి తేనెను తీసేందుకు వెళ్లాడు. గ్రామానికి సమీపంలో చెట్టు ఎక్కి తేనెను తీసే సమయంలో ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి కిందపడియాడు. వెంటనే కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మండల కేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మీ బాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఏఎస్సై తెలిపారు.

ప్రమాదాలు లేని సంస్థగా సింగరేణి



నవతెలంగాణ - రెబ్బెన

బెల్లంపల్లి ఏరియా గోలేటి, మాదారం సివిల్ కార్యాలయాలు, సీహెచ్‌పీల వద్ద సోమవారం డీజీఎం సివిల్ ఆర్ సతీష్‌బాబు రక్షణ వారోత్సవాలను ప్రారంభించారు. ఉద్యోగులు రక్షణ ప్రతిజ్ఞ చేశారు. సతీష్‌బాబు రక్షణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిని ప్రమాదాలు లేని సంస్థగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలన్నారు. ప్రమాదాలకు మూలకారణం మానవ తప్పిదాలని, వాటిని నియంత్రించడానికి రక్షణ సూత్రాలు పాటిస్తూ పరికరాలు ధరించాలని పేర్కొన్నారు. తలకు హెల్మెట్, కాళ్లకు షూలు తప్పనిసరిగా ధరించి పనులు చేయాలన్నారు. ఉద్యోగులు వారు చేస్తున్న పనుల వారీగా రక్షణ సూత్రాలను పాటిస్తూ పనులు చేయాలని కార్మికులకు వివరించారు. కార్యక్రమంలో ఈఈ రాజేంద్రప్రసాద్, పర్యవేక్షకులు రాజయ్య, శ్రీనివాస్, శ్రావణ్, నాగేంద్ర పాల్గొన్నారు.

బ్యాంకు లోక్ అదాలత్ విజయవంతం చేయాలి

నవతెలంగాణ- ఆసిఫాబాద్

బ్యాంకు కేసుల పరిష్కారం కోసం ఈ నెల 18న నిర్వహించనున్న బ్యాంకు లోక్ అదాలత్‌కు ఎక్కువ కేసులు వచ్చేలా చూడాలని జిల్లా జడ్జి రవీంద్ర శర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో సోమవారం బ్యాంక్ అధికారులతో లోక్ అదాలత్‌కు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకు కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీనిలో భాగంగా పెండింగ్‌లో ఉన్న అత్యధిక బ్యాంకు కేసులు వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ, జడ్జి వెంకటేష్, ఎస్బీఐ మేనేజర్ రవికుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ తివారి, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బాబు దర్శన్, ఐసిఐసిఐ బ్యాంక్ మేనేజర్ రవికుమార్ పాల్గొన్నారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-బోథ్

మండలంలోని మందబోగుడ గ్రామానికి చెందిన మడావి భీమ్ రావు(45) మద్యం త్రాగుడికి భానిసై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత కొన్ని నెలల నుంచి అధికంగా మద్యం తాగుతూ మతిస్థిమితి కోల్పోయిన భీమ్‌రావు ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు. సోమవారం భార్య మందలించడంతో ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై రవీందర్ తెలిపారు.

మహిళ ఎదుగుదలకు ఆకాశమే హద్దు

నవతెలంగాణ-సారంగాపూర్

సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ఎంతో పురోగతి సాధిస్తున్నారని తమ ఎదుగుదలకు ఆకాశమే హద్దు అని జిల్లా టీకాల అధికారి డాక్టర్ నయనారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సమస్త మహిళా సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గడిచిన మూడు సంవత్సరాలుగా కరోనా మొదలుకొని కంటి వెలుగు కార్యక్రమంలో మహిళా ఆరోగ్య సిబ్బంది చేసిన సేవలను కొనియాడారు. ప్రాణాలకు తెగించి కరోనా సీజన్‌లో మహిళ ఉద్యోగులు ఎంతగానో కృషి చేశారని చెప్పారు. అలాగే ఇతర ప్రజారోగ్య కార్యక్రమాల్లో మహిళా ఉద్యోగులు నిరంతరం పాటుపడుతున్నారని తాజాగా కంటి వెలుగు కార్యక్రమంలో వారి పాత్ర వెలకట్టలేనిదని పేర్కొన్నారు. ఎంపీడీఓ సరోజ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు సమాజంలో గుర్తింపు లభించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నిఖిలారాణి, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ సుభాష్, వేదవ్యాస్, మొయిన్‌అలీ, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమోహన్‌గౌడ్ పాల్గొన్నారు.

మూడో రోజుకు ఆదివాసుల నిరహార దీక్షలు



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

జిల్లా కేంద్రంలోని మావల మండలంలోని, బట్టిసావర్‌గాం శివారం 72 సర్వే నెంబర్‌లో ఆదివాసులు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న ఆదివాసీలకు ఇంటి పట్టాలు, తాగునీరు, కరెంటు, సౌకర్యాలు, కల్పించాలని కోరుతూ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో కుమురం భీమ్ గూడ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో మూడవ రోజు నిరాహారదీక్షలు చేపట్టారు. మూడో రోజు ఆదివాసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గోడం రేణుక, మహిళలు దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉయిక ఇందిరా మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు, మెస్రం భాస్కర్, యువజన నాయకులు, బి.రాహుల్, విద్యార్థి నాయకుడు, మావల మండల అధ్యక్షుడు ఆత్రం గణపతి కాలనీవాసులు పాల్గొన్నారు.

బట్టి పాదయాత్ర విజయవంతం చేయాలి

ఆదిలాబాద్‌టౌన్ : ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలం పిప్పిరి గ్రామం నుంచి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఈనెల 16వ తేదీ నుంచి 91 రోజులపాటు నిర్వహించ తలపెట్టిన పాదయాత్రకు ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాలకు సంబంధించిన కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సాజిద్ ఖాన్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి రామచంద్ర రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బట్టి విక్రమార్క చేపట్టే పాదయాత్రకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. జూన్ 16వ తేదీ వరకు సాగే ఈ పాదయాత్రలో తెలంగాణ రాష్ట్రంలోని 39 నియోజకవర్గాల్లో 1,365 కిలోమీటర్లు కొనసాగుతుందని ఆయన తెలిపారు. మొదటిరోజు తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మాణిక్ రావు ఠాక్రేతో పాటు సీసీ జనరల్ సెక్రటరీ నదీమ్ జావేద్, ఇతర నాయకులు పాల్గొంటారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుని ఎండగట్టుతూ సాగే ఈ పాదయాత్రలో కాంగ్రెస్ శ్రేణులతో పాటు ప్రజలు తరలిరావాలని కోరారు. సమావేశంలో యాత్ర కోఆర్డినేటర్ సత్యనారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సుజాత, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వేడ్మా భోజ్జు పటేల్, బోథ్ నియోజకవర్గ నాయకులు ఆడే గజేందర్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి ప్రఫుల్ రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ చైర్మెన్ ఆనంద్ రావు, బోథ్ నియోజకవర్గ నాయకులు జాదవ్ వసంతరావు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.